వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 5

సోమవారం, నవంబర్ 13, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కాంగ్రెస్ హామీలను తెలంగాణ ప్రజలు నమ్మొద్దు: కుమారస్వామి




**బెంగళూరు:** కాంగ్రెస్‌పై జేడీఎస్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఎన్నికల్లో ఆ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలెవరూ నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. "కర్ణాటక పథకాలనే తెలంగాణలోనూ అమలు చేస్తామంటున్నారు. కర్ణాటకలో చేయలేని వారు తెలంగాణలో చేస్తామనడం విచిత్రం. మా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన 5 గ్యారంటీలూ విఫలమయ్యాయి. రూ.లక్ష వరకు రుణాలు రద్దు చేస్తామన్నారు.. చేయలేదు. సాగుకు 5 గంటల కరెంట్ కూడా ఇవ్వట్లేదు. గ్యారంటీల పేరుతో దేశవ్యాప్తంగా ఓట్లు కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోంది. కర్ణాటకలో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. ఉచిత విద్యుత్ పేరుతో కాంగ్రెస్ పార్టీ పేదలను మోసం చేస్తోంది. కర్ణాటకలో గృహజ్యోతి, యువనిధి పథకాలు అమలు కావడం లేదు. తెలంగాణలో రైతుబంధు విజయవంతంగా అమలవుతోంది. " అని కుమారస్వామి అన్నారు.

# ఓటమి ఫ్రస్టేషన్‌తో దాడులు

### మంత్రి కేటీఆర్

**హైదరాబాద్:** అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై దాడిని మంత్రి కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడూ చూడలేదన్నారు. రౌడీ రాజకీయాన్ని సహించమని చెప్పారు. కాంగ్రెస్ గూండాల చేతిలో గాయపడి అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్న అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును మంత్రి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి ఫ్రస్టేషన్‌తో దాడులు చేస్తున్నారని విమర్శించారు. రేపు ఇదే పరిస్థితి వాళ్లకు కూడా రావొచ్చని చెప్పారు. బాలరాజుకు భద్రత పెంచాలని డీజీపీ అంజనీ కుమార్‌ను కోరుతున్నామన్నారు. మొన్న దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిచేశారని చెప్పారు. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజలను మెప్పించాలన్నారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని కాంగ్రెస్ దాడులకు తెగబడుతున్నది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ రాయితో దాడిచేశారు. శనివారం రాత్రి ప్రచారం ముగించుకొని గువ్వల బాలరాజు వెళ్తుండగా, వంశీకృష్ణ తన అనుచరులతో తారసపడ్డారు. రెండు వర్గాలు పరస్పరం దూషణకు దిగాయి. ఓ వైపు కార్యకర్తలు రెచ్చగొట్టి బీఆర్ఎస్‌పైకి ఉసిగొల్పిన వంశీకృష్ణ, స్వయంగా రాయి తీసి విసిరి కొట్టడంతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నుదుటిపై బలంగా తాకింది. దీంతో కిందపడిపోయిన ఎమ్మెల్యేను అనుచరులు హుటాహుటిన దవాఖానకు తరలించారు. తలకు బలంగా తాకటంతో గువ్వల అపస్మారక స్థితికి వెళ్లారు. నుదుటిపై తాకటంతో వాపు వచ్చిందని, పల్స్ పడిపోయాయని వైద్యులు చెప్పారు. ప్రాథ మిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. మొన్నటికి మొన్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్త కత్తితో దాడిచేసిన విషయం తెలిసిందే.



రెండు రోజుల కిందట రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నామినేషన్ వేసేందుకు వెళు_న్న బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ర్యాలీపై కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలోని కార్యకర్తలు రాళ్లదాడి చేశారు. స్వయంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాలకుర్తి సభలో అడ్డొచ్చిన కార్యకర్తలను తన్ని గాయపరిచారు. దాడులను రేవంత్‌రెడ్డి ప్రోత్సహిస్తుండటంతో కార్యకర్తలు సైతం గూండాగిరి ప్రదర్శిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ దాడిని ఖండించారు.



## 16 రోజులు.. 54 సభలు.. రెండో విడత ప్రచారానికి సిద్ధమైన గులాబీ బాస్..!

**హైదరాబాద్:** రేపటి నుంచి గులాబీనేత, సీఎం కేసీఆర్ రెండో విడుత ఎన్నికల ప్రచారం షురూ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో ప్రచారం స్పీడ్ పెంచనున్నారు. ప్రతి రోజూ మూడు నుంచి నాలుగు సభల్లో పాల్గొనేలా షెడ్యూల్ ఇప్పటికే ఫిక్స్ అయింది. 16 రోజులు 54 సభల్లో కేసీఆర్ పాల్గొననున్నారు. ఈ నెల 28న ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో ఆరోజు వరంగల్, గజ్వేల్‌లో సభల్లోనూ కేసీఆర్ పాల్గొననున్నారు. సభలతో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని మరింత స్పీడ్ పెంచనున్నారు. ఈ నెల 13న అశ్వరావుపేటలోని దమ్మపేట, భద్రాచలం పినపాక మధ్య బూర్గంపాడ్, నర్సంపేటలో జరిగే ఎన్నికల ప్రచార సభలో కేసీఆర్ పాల్గొంటున్నారు. 14న పాలకుర్తి, నాగార్జునసాగర్ (హాలియా), ఇబ్రహీంపట్నం, 15న బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి, మెదక్, 16న ఆదిలాబాద్, బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్, 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల, 18న జనగాంలో రోడ్డుషో, 19న ఆలంపూర్, కల్లాపూర్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, 20న మానకొండూరు, స్టేషన్ ఘన్ పూర్, నకిరేకల్, నల్లగొండ, 21న మధిర, వైరా, డోర్నకల్, సూర్యాపేట, 22న తాండూరు, కొడంగల్, మహబూబ్ నగర్, పరిగి, 23న మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్ చెరువు, 24న మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి, 25న హైదరాబాద్‌లో పబ్లిక్ మీటింగ్, 26న ఖానాపూర్, జగిత్యాల, వేములవాడ, దుబ్బాక, 27న షాద్ నగర్, చేవెళ్ల, ఆందోల్, సంగారెడ్డి, 28న వరంగల్(ఈస్ట్‌వెస్ట్), గజ్వేల్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. పార్టీ కేడర్‌ను మరింత సన్నద్ధం చేయనున్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు సంధించి శ్రేణుల్లో జోష్ నింపనున్నారు.

## రేవ్ పార్టీ భగ్నం.. పోలీసుల అదుపులో బిగ్‌బాస్ ఫేమ్ హిమజ!

**హైదరాబాద్:** హైదరాబాద్ శివారులోని ఇబ్రహీంపట్నంలో ఫామ్‌హౌజ్‌పై పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా రేవ్ పార్టీని భగ్నం చేశారు. బిగ్‌బాస్ ఫేమ్ హిమజ ఆధ్వర్యంలో ఈ రేవ్ పార్టీ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెతో పాటు 11 మంది సినీ, రాజకీయ ప్రముఖుల పిల్లలు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరంలో ఇలాంటి పిచ్చి చేష్టలు ఎక్కువయ్యాయి. ఎక్కడికక్కడ పోలీసులు వీటిని అడ్డుకుంటున్నా.. నిర్వహిస్తూనే ఉన్నారు.

## అచ్చంపేట ప్రజల ఆశీస్సులతో ప్రాణాలతో బయటపడ్డా: గువ్వల బాలరాజు

హైదరాబాద్: అచ్చంపేట ప్రజల దీవెనల వల్ల బతికి బయటపడ్డానని అచ్చంపేట ఎమ్మెల్యే, భారాస అభ్యర్థి గువ్వల బాలరాజు భావోద్వేగానికి గురయ్యారు. శనివారం రాత్రి అచ్చంపేటలో జరిగిన ఘర్షణలో గాయపడిన ఎమ్మెల్యే గువ్వల.. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సందర్భంగా బాలరాజు మీడియాతో మాట్లాడారు.

2



## పొలిటిషియన్స్‌పై దాడుల వెనక 'పీకే' హస్తం: రేవంత్ రెడ్డి

"తెలంగాణలోని ప్రజా ప్రతినిధుల దాడుల వెనక పీకే(ప్రశాంత్ కిషోర్) ఉన్నాడు. 2018 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విశాఖ ఎయిర్ పోర్టు కత్తిపోట్లు, 2021 వెస్ట్ బెంగాల్ టీఎంసీ అధినేత మమత బెనర్జీ దాడులన్నీ పీకే మదిలో నుంచి? పుట్టిన సురభి నాటకాలు.

2






## కాంగ్రెస్‌లో గౌరవం లేదు.. అందుకే బీఆర్ఎస్‌లో చేరా!

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం నాడు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన స్రవంతి.. ఇవాళ తెలంగాణ భవన్ వేదికగా మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. చేరిక అనంతరం స్రవంతి మాట్లాడుతూ.. గౌరవం లేని చోట ఉండాల్సిన అవసరం లేదని తన తండ్రి గతంలో చెప్పారని స్రవంతి అన్నారు. తనకు గౌరవం ఇవ్వని కాంగ్రెస్‌లో ఉండాల్సిన అవసరం లేదని అందుకే పార్టీ నుంచి బయటకి వచ్చానని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన అనుచరులు, కార్యకర్తల భవిష్యత్తును కేటీఆర్ చేతిలో పెడుతున్నామని.. తమ భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు. బీఆర్ఎస్ లోకి రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో ముందు నుంచి ఉన్న నేతలను కాదని కొత్తవాళ్లకు పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పదవుల కోసం బీఆర్ఎస్ లో చేరలేదని అన్నారు.

**వెళ్లొచ్చు.. రావొచ్చు!:** అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. పాల్వాయి చేరికను స్వాగతిస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎందుకు పార్టీలు మారుతున్నారో తెలియదని ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా గోవర్దన్ రెడ్డి సేవల్ని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో నేతలు ఎప్పుడైనా వెళ్లవచ్చు.. ఎప్పుడైనా రావచ్చని అదే ఆ పార్టీ విధానం అని తూర్పారబట్టారు. గతంలో రాజగోపాల్, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిలు దూషించుకొని మళ్లీ ఇప్పుడు ఒక్కటైపోయారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ సర్కారే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**రాజీనామా వెనుక..?:** మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి పోటీ చేశారు. అప్పట్లో ఆమె మూడో స్థానంలో నిలిచారు. తాజాగా బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు టికెట్ ఇవ్వడం, పార్టీలో ప్రాధాన్యత తగ్గడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. నేడు లేదా రేపు కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్నారు. అయితే అంతకు ముందు కూడా పాల్వాయి స్రవంతి పార్టీ మారుతారంటూ ప్రచారం జరిగింది. తాను పార్టీ మారే ప్రసక్తే లేదని.. తనకు అసలు ఆ అవసరమే లేదని తెలిపారు. సీన్ కట్ చేస్తే తాజాగా ఆమె తాజాగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

# మాదిగల ఓట్లు చీల్చి కాంగ్రెస్‌ను డ్యామేజ్ చేయాలన్నదే మోడీ ప్లాన్

### దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్:** దళితులను ఉద్ధరించే పార్టీ బీజేపీ మాత్రమేనంటూ మొసలికన్నీరు కారుస్తున్న ప్రధాని మోడీ.. ఇప్పటివరకు ఆ వర్గానికి చేసిన అభివృద్ధి, సంక్షేమం ఏంటని మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా (2009లో) ఉన్నప్పుడే ఎస్సీ వర్గీకరణ జరపాలంటూ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అలాంటి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని గుర్తుచేశారు. మోడీకి నిజంగా దళితుల పట్ల, ఎస్సీ వర్గీకరణ చేయడం పట్ల చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు కమిటీని ఏర్పాటు చేయడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న ఈ తీర్మానాలకు అనుగుణంగా బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉత్తుత్తి హామీలు ఇచ్చి మాదిగలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాలయాపన చేసి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని



కోల్డ్ స్టోరేజీలో పెట్టడానికి ఉత్తుత్తి హామీలను ఇచ్చి ఓటు బ్యాంకు పాలిటిక్స్ నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ వేసి అధ్యయనం చేయిస్తానని హామీ ఇవ్వడం ఉత్తుత్తి హామీ మాత్రమేనని, దళితుల పట్ల మొసలి కన్నీరు కార్చడమేనని ఫైర్ అయ్యారు. చిన్న రాజ్యాంగ సవరణతో ఎస్సీ వర్గీకరణ ఒక్క రోజులోనే పార్లమెంటులో జరిగిపోతుందని, ఈ పని చేయడానికి బదులుగా కమిటీని వేస్తామని చెప్పడంలో ఆయన ఆలోచన ఏంటో తెలిసిపోతుందన్నారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు కులాలను వాడుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ విధానాలతో దళితులు సంతృప్తిగా ఉన్నారని, సిక్స్ గ్యారంటీస్‌తో వారికి భరోసా లభిస్తున్నదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు బ్యాంకును దెబ్బ తీయడానికి, కాంగ్రెస్‌కు నష్టం కలిగించడానికే ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చి కమిటీ ఏర్పాటు అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నిజానికి కుల గణనను డిమాండ్ చేస్తున్నదే కాంగ్రెస్ పార్టీ అని, ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధికి వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు అసెంబ్లీలో చేసిన తీర్మానమే నిదర్శనమన్నారు. ఎన్నికల్లో పొలిటికల్ మైలేజ్ పొందాలనే బీజేపీ కుట్రలను దళితులు గమనిస్తూ ఉన్నారని, ఇంతకాలం మభ్యపెట్టిన మోడీ ఇక ఎంతమాత్రం వారిని మోసం చేయడం సాధ్యం కాదన్నారు. మాదిగల ఓట్లను చీల్చి కాంగ్రెస్‌ను డ్యామేజ్ చేయాలన్న రాజకీయ ఉద్దేశమే తప్ప ఎస్సీ వర్గీకరణ చేయాలన్న చిత్తశుద్ధి మోడీకి లేదన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా దళితులు, మాదిగలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని, ఇకపైనా ఉంటారని వ్యాఖ్యానించారు. ఏడున్నర దశాబ్దాలలో దళితులు కాంగ్రెస్‌తోనే ఉన్నారని, ఏనాడూ కాంగ్రెస్ దళితులకు న్యాయం చేయలేదన్న మోడీ విమర్శలు పచ్చి అబద్ధమని, అర్థరహితమన్నారు. దళితులపై మోడీకి ఉన్న నిజాయితీ నిజమే అయితే ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దళితులపై జరిగిన అత్యాచారాలు, హత్యలు, అకృత్యాలపై పెదవి విప్పాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్, ఎమ్ఐఎమ్ మధ్య జరిగిన ఒప్పందం ఇదే: బండి సంజయ్

**హైదరాబాద్:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల కోసం పోరాడి జైలుకు వెళ్లానని అన్నారు. సమస్యలపై పోరాటం చేస్తున్న తనపై కేసీఆర్ ఏకంగా 74 కేసులు పెట్టించాడని తెలిపారు. "ప్రశ్నించే బండి సంజయ్ గొంతుకను కాపాడుకుంటారా..? పిసికేసు కుంటారా..? అంతిమ నిర్ణయం మీదే" అంటూ కుమార్ కరీంనగర్ ప్రజలను కోరారు. తాను అభివృద్ధి గురించి మాట్లా డుతుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు తనపై వ్యక్తిగత దూషనలు చేస్తున్నారని మండిపడ్డారు. నిజానికి కరీంనగర్ ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చేసిందేమీ లేదని చెప్పారు. భూకబ్జాలు చేయడం,



అవినీతికి పాల్పడటం, వ్యాపారులను బెదిరిస్తూ వసూళ్లు చేయడం తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కరీంనగర్‌ను ఎంఐఎంకు అప్పగించే కుట్ర చేస్తున్నయని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే... అందుకు ప్రతిఫలం గా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవిని ఎంఐఎంకు అప్పగించేలా ఒప్పందం కుదిరింది.

## 'అసలు గొడవకు ఆయనకు సంబంధం లేదు.. కావాలనే కుట్రలు చేస్తున్నారు'

**నల్లగొండ:** నల్లగొండలో కాంగ్రెస్, బీఅర్ఎస్ నాయకుల మధ్య ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. కాంగ్రెస్ మహిళ కౌన్సిలర్ మీద దాడి చేశారంటూ.. లేదు మా మీదనే దాడి చేశారంటూ బీఅర్ఎస్ నాయకుల ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళితే.. బీఆర్ఎస్‌కి చెందిన పలువురు కౌన్సిలర్లు నల్లగొండ లో అబ్బాగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో సమర్ధవంతమైన రాజకీయ సామర్ధ్యం ఉన్న నాయకులు బీసీ సామా జిక వర్గం బీఅర్ఎస్ పార్టీకి దూరం ఐనది. అందులో భాగంగా 16 వార్డుకి చెందిన కౌన్సిలర్ జెర్రిపోతుల అశ్వని భాస్కర్ గౌడ్ కూడా కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే ఎలాగైనా వీరి రాజకీయ భవిష్యత్ మీద దెబ్బ కొట్టాలని బీఅర్ఎస్



నాయకులు కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందాడి సైది రెడ్డి కలిసి కుట్రలు చేస్తూ మా మీద బురద జల్లే విధంగా కుట్రలు చేస్తున్నారు అని వారి మాటలను నమ్మే పరిస్థితి ప్రజలు లేరు అని దిశ తో జెర్రిపోతుల అశ్విని భాస్కర్ గౌడ్ తెలిపారు. ఈ దాడి సంఘ టన తెలుసుకున్న నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మహిళ కౌన్సిలర్ కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, నవంబర్ 13, 2023

## అచ్చంపేట ప్రజల ఆశీస్సులతో ప్రాణాలతో బయటపడ్డా: గువ్వల బాలరాజు

(మొదటి పేజీ తరువాయి)

"శనివారం రాత్రి కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ తన అనుచరులతో వచ్చి నా కాన్వాయ్‌పై దాడి చేయించారు. ఆ సమయంలో నేను నా కారులో కాకుండా.. మిత్రుడి వాహనంలో ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డా. నాతో పాటు ఉన్న పార్టీ కార్యకర్తలపై తీవ్రంగా దాడి చేశారు. ఎన్నికల సమయంలో దాడులు తగవని కార్యకర్తలకు సర్దిచెప్పి తిరిగి వెళ్తున్న సమయంలో దారి కాచి దాడికి పాల్పడ్డారు. వంశీకృష్ణ స్వయంగా రాయితో నాపై దాడి చేశారు. గతంలో కూడా నా క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేయించారు. ప్రజాసేవే లక్ష్యంగా బతుకుతున్న నేను నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు అచ్చంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

**అచ్చంపేటలో అర్ధరాత్రి ఉద్రిక్తత.. ఎమ్మెల్యే బాలరాజుకు స్వల్ప గాయాలు**

వలస కూలీ బిడ్డనైన నన్ను 2 సార్లు అచ్చంపేట ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారు. రాజకీయాల్లో వ్యక్తిగత దాడులు సరికాదు. పగలు.. ప్రతీకారాలు నా సంస్కృతి కాదు. అచ్చంపేట ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక అంతమొందించాలనే కుట్ర పన్నుతున్నారు. నాపై దాడి జరిగే అవకాశముందని పది రోజుల క్రితమే డీజీపీ, నాగర్ కర్నూల్ ఎస్పీ, స్థానిక పోలీసులకు సమాచారం అందించా. దాడి జరిగిన సమయంలో అక్కడ లేనని వంశీకృష్ణ చెబుతున్నారు. అదంతా అబద్ధం. ఎన్నికల బరిలో గెలిచి నిలిచే వరకు కార్యకర్తలంతా యుద్ధరంగాన్ని వీడొద్దు" అని గువ్వల బాలరాజు విజ్ఞప్తి చేశారు.

## పొలిటిషియన్స్‌పై దాడుల వెనక 'పీకే' హస్తం: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నుంచి సానుభూతిని పొందేందుకే ఎన్నికల సమయంలో పీకే ఇలాంటి వ్యూహాలను అందజేస్తుంటాడు. ప్రజలంతా దీన్ని గమనించాల్సిన?అవసరం ఉన్నది. కాంగ్రెస్‌ను బద్నం చేసేందుకు ఇతర రాష్ట్రాల్లోని ప్లాన్‌లను పీకే ఇక్కడ ఇంప్లిమెంట్ చేస్తున్నాడు" అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి అంచును ఉన్న బీఆర్ఎస్‌ను గట్టెక్కించేందుకు పీకే తన మెదడుకు పదును పెడుతున్నారన్నారు. దీనిలో భాగంగానే ప్రజాప్రతినిధులపై దాడులు, ఆసుపత్రుల్లో అడ్మిషన్లు వంటివి జరుగుతున్నాయన్నారు. ప్రజల వ్యతిరేకతను తగ్గించి, సానుభూతిని పెంచేలా బీఆర్ఎస్ తన స్ట్రాటజిస్టు సలహాలతో కొత్త కుట్రలకు తెరలేపిందన్నారు. రాబోయే పదిహేను రోజుల్లో మరో మూడు దాడులు జరిగే ఛాన్స్ ఉన్నదని కేటీఆర్ ముందస్తుగా చెప్పడం ఆశ్చర్యంగా ఉన్నదన్నారు. దాడులు జరుగుతున్నాయని? కేటీఆర్‌కు ముందే తెలుసా? అయితే ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకొని ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది? అంటూ రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కత్తిపోట్లు, ఆసుపత్రుల నాటకాలను ప్రజలు నమొద్దని సూచించారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దాడులు ఇదే తరహాలోని అని రేవంత్ ఆరోపించారు. కత్తిపోటు తర్వాత ఎంపీ ఆసుపత్రికి చేరకముందే హరీష్ రావు అక్కడికి చేరుకొని హంగామా క్రియేట్ చేశాడన్నారు. స్కెచ్‌లలో భాగంగానే దాడులు నాటకాలన్నారు. గువ్వల బాలరాజు డబ్బులు పంచిపెడుతుంటే యువకులు అడ్డుకున్నారని, దీన్ని తట్టుకోలేని బాలరాజు దాడులు పేరిట డ్రామాలాడుతున్నారన్నారు.

**ఫోన్లు హ్యాకింగ్..**

ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లు హ్యాకింగ్ అవుతాయని రేవంత్ విమర్శించారు. దీంతో పాటు కొంత మంది మీడియా ఉద్యోగుల ఫోన్లను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తుందని రేవంత్ ఆరోపించారు. రిటైర్డ్ అధికారులను ప్రైవేట్ సైన్యంగా వాడుకొని కేసీఆర్ ఇలాంటి వ్యూహాలను అమలు చేస్తున్నాడన్నారు. ఏపీకి చెందిన అధికారులను వెంటనే తిప్పి పంపకపోతే, తమ ప్రభుత్వం రాగానే చర్యలు తప్పవన్నారు. దీంతోపాటు బీఆర్ఎస్‌కు మద్దతిస్తున్న ఆఫీసర్లపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.


## శ్రీవారిని దర్శించుకున్న రేవంత్ రెడ్డి దంపతులు

**తిరుమల:** రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి .ఇన్నాళ్లు ఎన్నికల బిజీలో బిజీగా ఉన్న ఆయన దీపావళి సందర్భంగా సతి సమేతంగా తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు రేవంత్ దంపతులకు దగ్గరుండి దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలు దేశంలో, ప్రపంచంలోనే గుర్తింపు పొందిన రాష్ట్రాలుగా ఎదగాలని.... ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు రేవంత్ రెడ్డి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే తెలంగాణలో మంచి రోజులు వస్తాయని... ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## డబుల్ డెక్కర్ బస్సుల్లో ఫ్రీ...ఫ్రీ

**హైదరాబాద్, నవంబర్ 12, (వాయిస్ టుడే):** హైదరాబాద్ నగర వాసులకు ,ఇతర ప్రదేశాల నుంచి హైదరాబాద్ కు వచ్చే పర్యాటకులకు హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ ( హెచ్ఎండిఎ) శుభవార్త అందించింది.హుసేన్ సాగర్ చుట్టూ తిరిగే ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో సందర్శకులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.కాగా గత కొద్ది రోజులుగా హుస్సేన్ సాగర్ చుట్టూ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు పరుగులు తీస్తున్నాయి.అయితే సందర్శకులు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.గతేడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు పోటీల సమయంలో హెచ్ఎండిఎ ఈ డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేసింది.ఒక్కో బస్సు కోసం రూ.2.5 కోట్లు వెచ్చించి మూడు డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేసింది.కానీ చాలా కాలం వరకు ఈ బస్సులు పార్కింగ్ కే పరిమితం అయ్యాయి. కాగా ప్రస్తుతం ఈ బస్సులను హుస్సేన్ సాగర్ చుట్టూ తిప్పుతున్నారు సెక్రటేరియట్,అంబేద్కర్ విగ్రహం,అమరుల స్మారక ఏర్పాటు తరువాత నెక్లెస్ రోడ్డు వైపు వచ్చే సందర్శకుల రద్దీ గణనీయంగా పెరగడం,హైదరాబాద్ వాసులు మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలు,దేశాల నుంచి వచ్చే వారు కూడా ఈ పరిసర ప్రాంతాలను సందర్శించేందుకు పెద్ద సంఖ్యలో వస్తూ ఉండడంతో ఈ బస్సులను పర్యాటకుల కోసం హుస్సేన్ సాగర్ చుట్టూ అన్నీ పర్యాటక కేంద్రాలు కవర్ అయ్యేలా తిప్పనున్నారు.ప్రస్తుతం సాగర్ చుట్టూ మూడు బస్సులు తిరుగుతున్నాయి%ా% సంజీవయ్య పార్క్,థ్రిల్ సిటీ,లేక్ ఫ్రంట్ వ్యూ,జలవిహార్ పార్క్, నిరా కేఫ్,పెవ్పుల్స్ ప్లాజా,ఇందిరా గాంధీ,పీవీ ల విగ్రహాలు,అంబేద్కర్ విగ్రహం సహా తదితర ప్రాంతాలు సందర్శించుకున్న అనంతరం సెక్రటేరియట్ కు వెళ్లొచ్చు.అక్కడి బస్సు దిగి నడుచుకుంటూ అమరవీరుల స్మారకాన్ని చూడొచ్చు.తరువాత బస్సులో టాంక్ బండ్ వైపు వెళ్లొచ్చు.అనంతరం ఈ డబుల్ డెక్కర్ బస్సులు టాంక్ బండ్ మీదుగా తిరిగి సంజీవయ్య పార్క్ వరకు చేరుకుంటాయి.ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు డబుల్ డెక్కర్ బస్సులు సాగర్ చుట్టూ తిరుగుతాయి.అయితే సాయంత్రం 5 గంటల నుంచే సందర్శకులు పెద్ద సంఖ్యలో రావొచ్చని అధికారులు చెబుతున్నారు.శని,ఆది మరియు ఇతర సెలవుల రోజుల్లో కూడా ఈ బస్సులు నడుస్తాయి.

# పట్టు నిలుపుకున్న బండి సంజయ్



**కరీంనగర్, నవంబర్ 12, (వాయిస్ టుడే):** తెలంగాణ బీజేపీపై ఈటల పట్టు సాధిస్తున్నారా..? లేదంటే మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ పై సాధించారా ? ఇప్పుడిదే తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. రెండేళ్ల క్రితం ఇటీవల చేరిన ఈటల రాజేందర్ కంటే ముందు నుంచి ఉన్న బండి సంజయ్ పైనే పార్టీ హైకమాండ్ విశ్వసనీయత కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బరిలో కమలం పార్టీ వైపు నిలబడిన అభ్యర్థులను చూస్తే, బండి సంజయ్ కే అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈటల మద్దతుదారులకే ఎక్కువ టికెట్లు కేటాయింకచినా, తుల ఉమకు టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి లాక్కోవడం దుమారం రేపుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్ల వ్యవహారం చిచ్చు రాజేస్తోంది. పార్టీలోని కీలక నేతలు ఎవరికివారు తమ అనుచరులకు టికెట్ ఇప్పించుకున్నారు. కొందరు అనుకున్న ఫలితాలను సాధించగా, మరికొందరికి మొండిచేయి చూపింది బీజేపీ హైకమాండ్. పోయిన చోటే వెతుక్కోవాలని భావిస్తోన్న కమలం పార్టీ, బండి సంజయ్ ని పదవి నుంచి తప్పించిన తర్వాత ఆ పార్టీ కేడర్ డీలా పడింది. అధ్యక్ష పదవి నుంచి తప్పించిన బండి సంజయ్ కి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించింది. కిషన్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టింది. తాజాగా బీసీ సీఎం నినాదంతో ముందుకు వెళ్తోంది. అయితే సీఎం అభ్యర్థి ఎవరు అనే ప్రశ్న అందరినీ వెంటాడుతోంది. బండి సంజయ్, ఈటల రాజేందర్ లో ఒకరు ఉంటారని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో ఎవరు ఎక్కువ కాదు, ఎవరు తక్కువ కాదు అనేలా వ్యవహరిస్తోంది. భాగ్యనగరంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ సభలో ప్రధాని మోడీకి ఈటలను పక్కన కూర్చోబెట్టుకోవడం, బండి సంజయ్ ని అభినందించడం వారి అనుచరులు సంబరాల్లో మునిగిపోయారు. కథ అక్కడి వరకు బాగానే ఉన్నా, ఆ తర్వాత సీన్ మారిపోయింది. టికెట్ల కేటాయింపు వ్యవహారం ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య చిచ్చురేపింది. మాజీ మంత్రి ఈటల రాజేందర్ అనుచరురాలు తుల ఉమకు వేములవాడ అసెంబ్లీ టికెట్ ఇప్పించుకున్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్ గా పని చేసిన తుల ఉమ, వేములవాడ స్థానానికి నామినేషన్ కూడా వేశారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశారు. అయితే నామినేషన్ల చివరి రోజు తుల ఉమకు బీజేపీ నాయకత్వం షాక్ ఇచ్చింది. మాజీ కేంద్ర మంత్రి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావుకు టికెట్ ఇచ్చింది. బీఫాం కూడా ఇవ్వడంతో వికాస్ రావు నామినేషన్ వేశారు. టికెట్ ఆఖరి నిమిషంలో చేజారిపోవడంతో తుల ఉమ బోరున విలపించారు. తనను నమ్మించి మోసం చేశారని వాపోయారు. అయితే టికెట్ ఇవ్వకపోవడంపై అసంతృప్తిగా ఉన్న ఆమె బీజేపీకి రాజీనామా చేసే ఆలోచనతో ఉన్నట్టు తెలుస్తోంది. తన అనుచరులతో మంతనాలు జరుపుతున్నట్టు సమాచారం. ఈ విషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారట. బీజేపీ నుంచి కూడా బుజ్జగింపులు ప్రారంభమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఈటల రాజేందర్ అనుచరవర్గంలో కీలకంగా ఉన్న తుల ఉమకు కాకుండా వికాస్ రావును బరిలోకి దించడంపై మాజీ మంత్రి లోలోపల రగిలిపోతున్నట్లు తెలుస్తోంది. హుస్నాబాద్ విషయంలోను ఈటల తన అనుచరుడు సురేందర్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని కోరడంతో పార్టీ మొండి చేయి చూపింది. ఆ స్థానాన్ని బండి సంజయ్ అనుచరుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి కేటాయించింది. బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, వికాస్ రావుకు టికెట్ వచ్చేలా చివరి నిమిషంలో చక్రం తిప్పినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తుల ఉమకు అన్యాయం జరగడంపై ఈటల రాజేందర్ పరిస్థితి కక్కలేక మింగలేక అన్నట్లు తయారైనట్లు తెలుస్తోంది. మొత్తంగా అసెంబ్లీ సీట్ల వ్యవహారంలో ఈటల రాజేందర్ పై బండి సంజయ్ పైచేయి సాధించినట్లు బీజేపీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

## 14 సీపీఎం ఓటు... ఎవరికి చేటు

**ఖమ్మం, నవంబర్ 12, (.వాయిస్ టుడే):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎలాగూ ఓడిపోతుంది, అందులోనూ ఖమ్మం జిల్లాలో మొదట ఓడిపోయేది సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అని రాసిపెట్టుకోవాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఓడిపోయే సీట్లలో మొట్టమొదటిది మధిరనే అని, తాము సీపీఎంతో పొత్తు ఎందుకు పెట్టుకోలేదు అని భట్టి బాధపడతారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము తమ్మినేనితో పొత్తు ఎందుకు పెట్టుకోలేదు అని కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకుంటుంది, అయ్యో తప్పు చేశామని భట్టి సైతం అనుకుంటారు. పొత్తులు సక్సెస్ అయితే తాను మరోసారి గెలిచి, సీఎల్పీనో లేక సీఎంనో అయ్యేవాడినో అని భట్టి బాధ పడతారంటూ సీపీఎం అగ్రనేత సంచలనానికి తెరతీశారుతెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి బరిలోకి దిగాలని సీపీఎం భావించింది. కానీ వారు కోరిన సీట్లు, కావాల్సిన స్థానాలు కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వకపో వడంతో సీపీఎం చర్చలు బెడిసికొట్టాయి. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీ చేస్తున్నామని సీపీఎం అగ్రనేత తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఒంటరిగా పోరాటం చేయాలని తాము కోరుకోలేదని, కానీ తమ మిత్రుత్వం కాంగ్రెస్ కాదనుకుందన్నారు. దాంతో సీపీఎం సొంతంగా 19 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని తెలిపారు.అధికార బీఆర్ఎస్ పార్టీతో పాటు మొన్నటివరకూ పొత్తు కోసం చూసిన కాంగ్రెస్ పార్టీపై సైతం తమ్మినేని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల స్వభావం తమకు బాగా తెలుసన్నారు. ఈ రెండు పార్టీలు భూర్జువా స్వభావం కలిగి ఉన్నాయని. ఓవైపు బీఆర్ఎస్ పార్టీది అహం కార ధోరణి, సీఎం కేసీఆర్ కుటుంబ పాలనతో ప్రజల్లో అసంతృప్తి పెరిగిందన్నారు. కేసీఆర్ కమ్యూని స్టులపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.



ఎన్నికల్లో బీఆర్ఎస్ తో పొత్తు కోసం సీపీఎం ప్రయత్నించింది. అయితే కాంగ్రెస్ వేగంగా పావులు కదుపుతూ సీపీఎంతో పొత్తులపై చర్చలకు సిద్ధమైంది. అయితే కూటమిలో ఉన్న మీకు, ఆ కూటమికి దూరంగా మాకు పొత్తు ఏంటని బీఆర్ఎస్ అడిగిందన్నారు. దాంతో కాంగ్రెస్ సహకారం లేకుండా దేశంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏను ఓడించడం సాధ్యం కాదని భావించామని తెలిపారు. సీపీఎం, సీపీఐ కలిసి పోటీ చేస్తామని భావించాం, అదే సమయంలో కాంగ్రెస్ పొత్తులకు ఆహ్వానించింది. చివరకు తమ స్నేహాన్ని వదులుకుని కాంగ్రెస్ పెద్ద తప్పు చేసిందని, ఎన్నికల తరువాత అందుకు మూల్యం చెల్లించుకుంటుందని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు.కేసీఆర్ ప్రధాని మోదీకి భయపడి తమను దూరం చేసుకున్నారని షాకింగ్ న్యూస్ చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ విషయానికొస్తే ఖమ్మంలో సీటు లేకుండా పొత్తు సాధ్యమా అని ప్రశ్నించారు. త్రిపురలో తమ సిట్టింగ్ సీటును పీసీసీకి వదిలేశామని, రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రం మాకోసం త్యాగం చేయలేదన్నారు. పొంగులేటి ఉన్నారని పాలేరు ఇవ్వలేదు. వైరా, మిర్యాలగూడ సీట్లు ఇస్తామని చెప్పి.. చివరికి మిర్యాలగూడ ఒక్కటేనని కాంగ్రెస్ చెప్పడంతో పొత్తు కుదరదని తేల్చేశామన్నారు తమ్మినేని.

## ముగ్గురు మున్నూరు కాపులో గెలుపు ఎవరిది..

**కరీంనగర్, నవంబర్ 12, (వాయిస్ టుడే):** కరీంనగర్ అసెంబ్లీ బరిలో ముగ్గురు ప్రధాన అభ్యర్థులు మున్నూరు కాపులే ఉండటం గమనార్హం. ఇక్కడ బీసీ వాదంతో ముందుకు వెళ్తున్నయి ప్రధాన పార్టీలు. కరీంనగర్‌లో ముస్లీం, మున్నూరు కాపుల ఓట్లు కీలకం కానున్నాయి. వేలుమ సామాజికవర్గం ఇలాకలో మూడు సార్లు గెలిచి హాట్రిక్ కొట్టారు గంగుల కమలాకర్. ఇప్పుడు మూడవసారి ఎమ్మెల్యేగా బరిలో నిలుస్తున్నారు బండి సంజయ్. సర్పంచ్‌గా కొనసాగుతూ ఇద్దరు సీనియర్లతో సై అంటున్నారు పురుమల్ల శ్రీనివాస్. అసెంబ్లీ ఎన్నికల్లో సామాజిక వర్గాల వారిగా ఓట్లు ఎంతో కీలకం కానున్నాయి. రాజకీయ పార్టీలు టికెట్ ఇచ్చేటప్పుడు కులాల సమీకరణాల వారిగా టికెట్లు కేటాయిస్తుంటారు. ఒక పార్టీ ఒక సామాజిక వర్గానికి చెందిన వారికీ టికెట్ ఇస్తే మరో పార్టీ మరో బలమైన అభ్యర్థికి టికెట్ కేటయిస్తుంది. కానీ కరీంనగర్ అసెంబ్లీలో మూడు ప్రధాన పార్టీలు మున్నూరు కాపు సామజిక వర్గానికే కేటాహించారు. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మరి ఓటింగ్ సమయానికి మున్నూరు కాపులు ఎవరి పక్షాన నిలుస్తారన్నది ఆసక్తిగా మారింది.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేల పోరు ఇప్పుడు మున్నూరు సామాజికవర్గ పోరుగా మారింది. ఇప్పటికే కరీంనగర్ రూరల్ మండలానికి జడ్పిటిసి సర్పంచ్‌గా పనిచేసిన పురుమల్ల శ్రీనివాస్ బరిలో నిలుస్తున్నారు. గతంలో వెలుమ సామాజికవర్గానికి కంచుకోటగా ఉన్న కరీంనగర్‌లో ఇప్పుడు మున్నూరు కాపుల ప్రాభల్యం పెరిగింది. అందుకే మూడు ప్రధాన పార్టీలు ముగ్గురు మున్నూరు కాపులకే తమ టికెట్లు కేటాయించాయి. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు లక్షల నలభై వేల ఓటర్లు ఉండగా ఇందులో ప్రధానంగా గెలుపోటములు నిర్ణహించేది మున్నూరు కాపులు, ముస్లిం ఓటర్లే. ముస్లిం ఓటర్లు దాదాపుగా అరవై వేల పైచిలుకు ఉండగా.. మున్నూరు కాపుల ఓట్లు కూడా అటు ఇటుగా అదే స్థాయిలో ఉన్నారు. ప్రధాన పార్టీలకి ఇప్పుడు ఈ రెండు సామజిక వర్గ ఓట్లే కీలకం కానున్నాయి.


కరీంనగర్ టౌన్‌తో పాటుగా రూరల్ గ్రామాల్లో కూడా మున్నూరు ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. లక్ష ఓట్లకి పైగా ఈ రెండు సామజిక వర్గ ఓట్లు ఉండడంతో అన్ని పార్టీలకి ఇవే కీలకం కానున్నాయి.మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ అసెంబ్లీ బరి నుండి నాలగవ సారి బరిలో నిలుస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రెండు సార్లు గెలిచిన గంగుల కమలాకర్ కరీంనగర్‌లో రోడ్లు, కేబుల్ బ్రిడ్జ్, మానేరు రివర్ ఫ్రంట్, ఐటి టవర్, మెడికల్ కాలేజ్, టిటిడి టెంపుల్, ఇస్కాన్ టెంపుల్ ఇవన్నీ తన నియోజకవర్గానికి తీసుకువచ్చానని ప్రచారం చేసుకుంటున్నారు. బండి సంజయ్ ఎంపిగా గెలిచి రూపాయి పని చెయ్యలేదని, పురుమల్ల శ్రీనివాస్ ఒక రౌడి షీటర్ అని తానూ గెలిస్తే కరీంనగర్‌లో భూములు ఖబ్జాకి గురి అవుతాయని గంగుల అంటున్నారు. బండి సంజయ్ ప్రధానంగా కేసీఆర్, కేటీఅర్‌లను లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలని ఎండగడుతూ వస్తున్నారు.

## 15 బిగాల హ్యాట్రిక్ కొట్టేనా



**నిజామాబాద్, నవంబర్ 12, ( వాయిస్ టుడే):** నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ కొట్టేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఓ వైపు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తునే మరోవైపు జోరుగా చేరికలు చేయిస్తున్నారు. ఎమ్మెల్యేకు తోడుగా కార్పొరేటర్లు సైతం గల్లీ గల్లీ చుట్టేస్తున్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులతో ఓ బుక్‌లెట్‌ను రూపొందించారు. ఈ బుక్‌లెట్ ఇంటింటికీ అందజేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ అర్బన్‌లో బిగాల హైట్రిక్ ఖాయమని ఆయన మద్దతుదారులు ధీమాగా ఉన్నారు. నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,86,766 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,39,163, మహిళలు 1,47,571 మంది ఉన్నారు. 2014 అలాగే 2019 ఎన్నికల్లో గణేష్ గుప్త ప్రత్యర్థులపై వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. ప్రతి ఎన్నికల్లో బిగాల గణేష్ గుప్తా ఓట్ల శాతాన్ని పెంచుకుంటున్నారు. ఈసారి భారీ మెజార్టీ వస్తుందని భావిస్తున్నారు. 2014 ఎన్నికల్లో బిగాలకు కేవలం 42,148 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కేవలం 10 వేల ఓట్ల మెజార్టీతో మాత్రమే గెలుపొందారు. 31.15 శాతం ఓట్లు వచ్చాయి. కానీ 2019 ఎన్నికల్లో ఏకంగా 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 71,896 ఓట్లు వచ్చాయి. ఓట్ల శాతం కూడా భారీగా పెరిగింది. మొత్తంగా 47.8 శాతం ఓట్లు బిగాల సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో మెజార్టీ 50 వేల వరకు పెరిగే అవకాశముందని ఆయన మద్దతుదారులు అంటున్నారు. గడిచిన తొమ్మిది ఏండ్లలో నగరంలో భారీగా అభివృద్ధి పనులు చేపట్టామని, ఐటీ టవర్, ఇంటిగ్రేటడ్ మార్కెట్లు, స్మశానవాటికలు, కొత్త కలెక్టరేట్, కళాభారతి భవన ప్రతిపాదనలు ఇవన్నీ కలిసి వస్తాయని భావిస్తున్నారు.నిజామాబాద్ అర్బన్‌లో మైనార్టీ ఓట్లు కీలకంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నుంచి ఎంఐఎం పోటీకి దూరంగా ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి మైనార్టీకి చెందిన షబ్బీర్ అలీని ప్రకటించినప్పటికీ.. ఆయన కామారెడ్డి వాసి. అర్బన్‌లో నాన్‌లోకల్ కానున్నారు. ఇక బీజేపీ నుంచి ధన్‌పాల్‌కు మైనార్టీ ఓట్లు పోలవవు కాబట్టి ఈ ఓట్లు కలిసి వస్తే విజయం నల్లేరుపై నడకగా మారనుందని బీఆర్ఎస్ శ్రేణులు భావిస్తున్నాయి.నిజామాబాద్ పట్టణంలో బిగాల గణేష్ గుప్తా వరుస ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మైనార్టీ, పద్మశాలి, గౌడ, కురుమ, మున్నూరుకాపు, ముదిరాజ్ ఇలా అన్ని సామాజిక తరగతులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. గత తొమ్మిది సంవత్సరాల్లో ఈ సామాజిక తరగతుల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు నగరంలో ఆయా కుల సంఘాలకు ఇచ్చిన నిధుల గురించి వివరిస్తున్నారు. అలాగే మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేస్తారన్నది కూడా వివరిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కేసీఆర్ బీమా, సౌభాగ్య లక్ష్మీ పథకం కింద నీరు పేద మహిళలకు 3000 జీవన భృతి, ఆసరా పింఛన్ల పెంపు, రూ.400 లకే వంట గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందజేస్తామని చెబుతున్నారు.

## ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన సర్పంచులు ప్రజాప్రతినిధులు



**మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ పోచయ్య ముదిరాజ్ మరియు మాజీ సర్పంచ్ వెంకటేష్ 60 మంది కార్యకర్తలు గజ్వేల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి శ్రీ ఈటల రాజేందర్ గారి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు .ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ , కలకల్ సర్పంచ్ సర్పంచ్ నత్తి మల్లేష్ , తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి,,గడ్డం రవి మండల అధ్యక్షుడు మహేష్ మరియు భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, నవంబర్ 13, 2023

# కూకట్‌పల్లిలో కబ్జాలను కట్టడి చేయాలంటే అధికార పార్టీని ఓడించాలి

## బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిని ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**కూకట్ పల్లి నవంబర్ 12(వాయిస్ టుడే):** ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మాడి ప్రేమ్ కుమార్ కెపిహెచ్బీ లోని 5వ ఫేజ్ మలేషియా టౌన్ షిప్ లో బిజెపి, జనసేన నాయకుల తో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు టిఆర్ఎస్ ను నమ్మి రెండుసార్లు గెలిపిస్తే వారి నమ్మకాన్ని సొమ్ము చేసుకుని టిఆర్ఎస్ నాయకులు కోట్లు గడిచారని ఆరోపించారు. మలేషియా టౌన్షిప్ లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం వస్తే అనేక ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా, కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్



ఇళ్లు నియోజకవర్గంలో కేవలం 160 మందికి మాత్రమే ఇచ్చారని, అది కూడా అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారన్నారు. ప్రధానంగా 26 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించి వారికి తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి తనని గెలిపిస్తే 24 గంటలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే కృష్ణారావు కాదని కబ్జారావు అని, ఈ తొమ్మిదేళ్లలో భూములు, చెరువులు కబ్జా చేసి బిల్డర్లను భయపెడుతూ వారి దగ్గర నుండి కమిషన్ ద్వారా కోట్లాది రూపాయలు గడించారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, అలాంటి కబ్జాదారులకు ఓటు అనే ఆయుధం ద్వారా తగిన బుద్ధి చెప్పి పంపించవలసిన సమయం ఆసన్నమైందని, కావున బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మాడి ప్రేమ్ కుమార్ కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అఖండ మెజార్టీతో గెలిపించవలసినదిగా ఆయన ప్రజలను కోరుతూ రెండు పార్టీల నాయకులు కార్యకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహించారు.

# సుధీర్ రెడ్డి గెలుపు ఖాయం

### వెన్నపొల్ల పార్వతిగౌడ్

### అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న ప్రజలు




**ఎల్బీనగర్, వాయిస్ టుడే:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని లింగోజిగూడ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు వెన్నపొల్ల పార్వతిగౌడ్ అన్నారు. లింగోజిగూడ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం అనంతరం పార్వతిగౌడ్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకే ఎల్బీనగర్ లో దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏ ఇంటికి వెళ్లినా సుధీర్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని ఆమె వివరించారు. సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందితే ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.

## నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, యువ నాయకులు...



**కత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 12):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఉమస్ శ్రీకర్ మన్షన్, తిరుమల ఎంక్లవే, సాయి ఈశ్వర్ రెసిడెన్సీ, ఆకృతి మెన్షన్, శ్రీ జయ ఎంపైర్ లో ఈరోజు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, నాయకులు కుమార్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు . సీఎం కేసీఆర్ బలపర్చిన బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద ని రాబోయే ఎన్నికలో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో 191 ఎన్టీఆర్ నగర్ అధ్యక్షులు కృష్ణ, ఉమస్ శ్రీకర్ మన్షన్ సాయి ఈశ్వర్ రెసిడెన్సీ, ఆకృతి మెన్షన్, శ్రీ జయ ఎంపైర్,సభ్యులు నవీన్,కిష్టాఫర్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్‌కే మా మద్దతు ఆటో యూనియన్ సంఘాలు



**కంటోన్మెంట్, నవంబర్ 12 వాయిస్ టుడే ప్రతినిధి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ కు మద్దతు తెలిపిన వివిధ ఆటో యూనియన్ సంఘాలు. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఆలోచిస్తూ.. అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఆటో యూనియన్ సంఘాలు తెలియజేశారు రానున్న ఎన్నికల్లో శ్రీ గణేష్ కు మద్దతుగా నిలబడతామని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమని, అన్నారు శ్రీ గణేష్ గెలుపు కోసం కృషి చేస్తామని ఆటో యూనియన్ నాయకులు తెలియజేశారు.

## సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 12):** షాపూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్. హన్మంత్ రెడ్డికి సిపిఐతో పాటు దాని అనుబంధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొలన్. హన్మంత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని.. కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రజల్లోకి తీసుకువెళతామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సిపిఐ కార్యదర్శి ఈ. మహేష్, మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ నగర్, శ్రీరామ్ నగర్ (బి) కాలనీలలో బీజేపీ ఎన్నికల ప్రచారం

### ప్రచారంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 12):** బీఆర్ఎస్ మోసాలను, బీజేపీ హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్న బీజేపీ శ్రేణులు, కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ లో కమల వికాసం కనిపిస్తుంది.. నా నామినేషన్ కు వచ్చిన జనాలను చూసి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల గుండెల్లో దడ పుట్టింది. బీఆర్ఎస్ పార్టీ స్కీములు పేరిట అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని, బీసీ ని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది, ఎస్సి వర్గీకరణ కృషి చేసింది బీజేపీ యేనని, బీఆర్ఎస్ లా దళిత బందు పేరిట దళితులను, బీసీ బందు పేరిట బీసీలను, గిరిజన బందు పేరిట ఎస్టీలను మోసం చేయలేదని అన్నారు, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోతే అమెరికా పోతాడు.. కాంగ్రెస్ అభ్యర్థి వ్యవసాయం చేస్కుంటా అంటున్నాడు.. నేను మాత్రం ఎప్పుడు షాపూర్ నగర్ లోనే ఉంటా.. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ఆశీర్వదించండి.. గేటెడ్ కమ్యూనిటీల్లో, జూబ్లీహిల్స్ లో ఉండే వాళ్ళను తరిమి కొట్టండి, బీజేపీకి ఓటేసి.. గెలిపించాలని కోరారు.

## కూకట్ పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

### ప్రతి ఇంట్లో 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం...

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్...


**కూకట్ పల్లి, నవంబర్ 12 (వాయిస్ టుడే):** సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందిస్తామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ నియోజకవర్గ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి తో పాటు మరి కొంత మంది కాలనీ పెద్దలతో ఆరు గ్యారంటీ పథకాల ను ప్రచారం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రాబోతుందని మనకు మంచి రోజులు వస్తున్నాయని మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చడం ఖాయమని అన్నారు. నియోజకవర్గంలో



కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ప్రజలు బ్రహ్మరథం పడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలిపిన మేనిఫెస్టోలో ఇప్పటివరకు అమలు కానీ హామీలు ఉన్నాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడి ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, శంకర్, మణికంఠ, సుబ్బరాజు, రమేష్, నరేష్ తదితరులు పాలుగోన్నారు.

## రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీలో చేరారు


**జూబ్లీహిల్స్ 12 నవంబర్( వాయిస్ టుడే):** రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ స్థానిక నాయకత్వంలో అనేక ఇబ్బందులు. అవమానాలు ఎదుర్కోడం జరుగుతుంది.గతంలో కూడ ఇక్కడి చరిత్రను మీరు గమనిస్తే సొంత పార్టీ కార్పొరేటర్లు మరియు ద్వితీయ శ్రేణి నాయకుల పై భౌతిక దాడులను చేయచడం జరిగింది మరియు రాజకయ భవిషత్తు లేకుండ చేయడమే కాకుండ వారి పై అధికారాన్ని ఉయోషించుకొని అక్రమ కేసులు బనాయిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేయడం జరిగింది. పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఇవ్వకపోవడం, కార్యకర్తలకు కార్యకర్తలకు మధ్య కొట్లాటలు పెట్టడం బస్తి నాయకుల మధ్య కొట్లాటలు పెట్టడం గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిచడం తప్ప కార్యకర్తల శ్రేయస్సు కొరకు ఎక్కడ పాటుపడిన దాఖలాలు లేవు. ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం



చేస్తూ ఒక రాచరిక వ్యవస్థను తలపించేవిధంగా వుంది కాబట్టి యిక్కడ నేను విలువలు లేకుండా మనసాక్షిని చంపుకొని పనిచేయలేక పోతున్న నాకు అవకాశాన్ని యిచ్చిన పార్టీకి నాతో నడిచిన కార్యకర్తలకు కృతతలు నన్ను నమ్ముకున్న ప్రజల కష్టా సుఖాలలో పాలుపంచంచుకుంటానాని తెలియజేస్తున్నామన్నరు.

## బీజేపీలో చేరిన వెంకట్రామిరెడ్డి నగర్ యువకులు

**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 12):** రంగారెడ్డి నగర్ 127 డివిజన్ లోని, వెంకట్రామిరెడ్డి నగర్ కి చెందిన బీజేపీ నాయకులు సాయి గౌడ్, ఓం ప్రకాష్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, రఘు ల ఆధ్వర్యం లో సుమారు 50 మంది ఈరోజు కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీ లో చేరగా, వారికి ఆయన కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్‌తోనే సాధ్యమని భావించి బీజేపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో అచ్యుత్, నాగ, గోపి, అరవింద్, నరసింహులు, శివ,



సాయి, శివ, వెంకట్ సాయి, అభిరామ్ గౌడ్, ఓం గౌడ్, వెంకటేష్, శ్రీను, అనిల్, రాజు, వేణుగోపాల్, గోవర్ధన్, అజయ్, వేణు, శ్యామ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పామ్ మిడోస్‌లో ప్రచారం నిర్వహించిన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 12):** ఈరోజు కొంపల్లిలోని పామ్ మిడోస్ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని అందులో భాగంగా నగర శివారు మున్సిపాలిటీ అయిన కొంపల్లి మున్సిపాలిటీలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే 30న జరిగే ఎన్నికల్లో మరోమారు బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మహిళా నాయకురాలు సంగీతా రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## “ప్రగతి” పథంలో దూసుకుపోతున్న నిజాంపేట్ కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి చేసేది బిఆర్ఎస్ మాత్రమే : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 12):** ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని 2వ డివిజన్, 21వ డివిజన్ సాయి నగర్, మిథిలా నగర్ లలో ఎమ్మెల్యే కేపీ వివేకానందఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధితో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పన చేపట్టామని, అభివృద్ధిని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో మమ్ములను గెలిపించి కెసిఆర్ ని ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ సీఎంని చేయాలని ఓటర్లను కోరారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర సమేత అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్, నాయకులు విష్ణువర్ధన్ రావు, ఠాగూర్ ఆధ్వర్యంలో మిథిలానగర్ చెందిన వైఎస్ (వెంకటేశ్వర్లు)లతో పాటు పలు పార్టీలకు చెందిన దాదాపు 100 మంది ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, గౌరవ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, మరియు అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసీ బంధు ద్వారా ఉప్పర (సగర) కులస్తుల అభ్యున్నతికి తోడ్పాటు అందించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 12):** ఈరోజు 126- జగద్గిరిగుట్ట డివిజన్లో ఉప్పర (సగర) సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఉప్పర (సగర) సంఘ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ 30 లక్షల జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఉప్పర సంఘం సభ్యుల అభ్యున్నతి, వారి సంక్షేమం కోసం పని చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. మన సంక్షేమం ఆలోచించే నాయకుడు కెసిఆర్ మార్గదర్శకత్వం లోని బిఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించాలని సంఘ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సగర సంగం అధ్యక్షులు ఆర్.కే. దయాసాగర్, కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సాగర్, కోశాధికారి వీ. సుదర్శన్, సభ్యులు ఎం. రాములు, ఏ. కొండయ్య సాగర్, ఎన్. రామకృష్ణ, బాలరాజ్, జి. సత్యనారాయణ, కె.పి. రాములు, డి. గోపాల్, బి. శ్రీరాములు, సీహెచ్. శ్రీనివాస్, గంగాధర్, సగర సంగం మహిళ అధ్యక్షురాలు ఏ. తిరుపతమ్మ, ప్రధాన కార్యదర్శి ఆర్.డి శాంతి, కోశాధికారి హేమలత పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, నవంబర్ 13, 2023

# దొంగలు బాబోయ్ వడ్ల దొంగలు

### కిష్టంపల్లిలో రెండవ రోజు వడ్లు చోరీ
### చోద్యం చూస్తున్న సింగిల్ విండో



**వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 12:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి లో సింగిల్ విండో అధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రం లో నిన్న ఓ రైతు వడ్లు దొంగతనం జరగగా తాజాగా ఆదివారం కూడా నర్సయ్య అనే రైతుకు చెందిన సుమారు రెండు క్వింటాళ్ల కు పైగా వడ్లు చోరికి గురైనాయి.తేమ శాతం వచ్చినాయని సదరు రైతు వడ్లు ఒక్క దగ్గరికి కుప్ప చేయగా వచ్చి చూసేసరికి వడ్ల కుప్ప పై కప్పిన పరదా తీసి ఉండడం గమనించి లబోదిబో మంటున్నారు.నైట్ పూట వాచ్ మెన్ నియమించాలని సింగిల్ విండో పాలకవర్గం ను కోరిన నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అలాగే సెంటర్లో లైటింగ్ సిస్టం కూడా లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సింగిల్ విండో వారికి కరెంటు ఏర్పాటు చేయండి అని రైతులు తెలిపారు. అయినా కానీ వాళ్ల నుండి ఎలాంటి స్పందన లేదని రైతులు అంటున్నారు.

# సౌత్ క్యాంపస్ పేరు మార్పు పై స్పందన కరువు

### పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య పేరుతో నామకరణ చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (వాయిస్ టుడే):** జేఏసీ వ్యవస్థాపక కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ సౌత్ క్యాంపస్ సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో రెండు ప్రధాన పార్టీలు అయినటువంటి బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల అధినేతలు అయినటువంటి కెసిఆర్ మరియు రేవంత్ రెడ్డి పోటీ చేయడం పైన స్పందించడం జరుగుతుంది. యావత్ కామారెడ్డి జిల్లాకే గుండెకాయ లాంటి తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ పైన కెసిఆర్ మరియు రేవంత్ రెడ్డి మీ వైఖరి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ ఉద్యమంలో వీరమరణం పొందినటువంటి తెలంగాణ ముద్దుబిడ్డ అమరుడు పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ పుట్టిన గడ్డ ఇది. కాబట్టి అతని జ్ఞాపకార్థం.ఈ యొక్క యూనివర్సిటీని అతని పేరు మీద " పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ యూనివర్సిటీ" గా నామకరణం చేసి ఒక కొత్త యూనివర్సిటీగా ప్రకటించాలని యావత్ విద్యార్థి లోకం కోరుకుంటుంది. దీనిపైన మీ వైఖరిని ప్రకటించాల్సిన అవసరం అన్ని పార్టీల అభ్యర్థులకు ఉన్నది. అన్ని పార్టీలకు ఉన్నది. అతి త్వరలోనే దీనిపైన అన్ని అఖిలపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించి మా యొక్క కార్యచరణ ప్రకటిస్తాం ఆ తేదీని త్వరలోనే ప్రకటించడం జరుగుతుంది. ఈ సమావేశంలో విద్యార్థులు విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది. శరత్, సతీష్, అనిల్ మణికంఠ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో జోరందుకున్న బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు

### గూడెం మైపాల్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



**జిన్నారం నవంబర్ 12 వాయిస్ టుడే):** ప్రతినిధి రామకృష్ణ జిన్నారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ప్రతి గడపగడపకు అభివృద్ధిని సంక్షేమ పథకాలను నవరత్నాలను వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ మీకు భరోసాగా మేమున్నామని ఎల్లప్పుడూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని వారు తెలిపారు 20 సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోలేని గ్రామం మన గ్రామం గూడెం మహిపాల్ రెడ్డి చొరవతో రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ ఆచరణతో గ్రామాన్ని అభివృద్ధి గా దూసుకెళ్తుందని తెలిపారు ప్రతి ఒక్కరూ భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నిఖిల్ గౌడ్ జీతాచారి పార్టీ సీనియర్ నాయకులు యువకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రేకుల చౌడాపూర్ ఊరు అంచు తాండలో ప్రతిపక్షాలు ఖాళీ



**వాయిస్ టుడే/మహబూబ్ నగర్ జిల్లా:** జనంపల్లి దుష్యంత్ రెడ్డి సమక్షంలో100 మంది బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట్ మండలం రేకుల చౌడపూర్ ఊరంచు తాండకు చెందిన 100 మంది బిఆర్ఎస్ నాయకులు దుష్యంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన మార్పులు, చేసిన అభివృద్ధి, ఇంటికి అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బిఆర్ఎస్ ను నమ్మి ఓటేసినా తెలంగాణ ప్రజలు నేడు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని కాంగ్రెస్ తోనే అభివృద్ధి సంక్షేమం అని చెప్పారు.అభివృద్ధి సంక్షేమం ఫలాలు కొనసాగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకే ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల కాంగ్రెస్ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏంపీపీ పాండు గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన బిజెవైయం, బి జె పి నాయకులు



**మార్కూక్. మండలం, పాములపర్తి గ్రామం (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈ రోజు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరిన బి జె వై యం జిల్లా కార్యదర్శి బొడ్డు మధుసూదన్ మరియు బి జె పి నాయకులు ప్రశాంత్ మహేష్ స్వామి సర్దాని మహేష్ కర్రోళ్ల రవిలు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ )పాండు గౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం సీనియర్ నాయకులు హరి పంతులు పిట్ల సత్యనారాయణ మేకల కనకయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్ నాయకులు రాజేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ దుర్గ ప్రసాద్ మధుసూదన్ రెడ్డి కిష్టా గౌడ్ సుధాకర్ మరియు మేకల శ్రీనివాస్ లు ఉన్నారు .ఈ సందర్భంగా ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మరియు ఎంపీపీ పాండు గౌడ్ లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి పెడదారిన యువతను నడిపించే ధోరణి సరైన విధానం కాదని వారికి అండగా ఎప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉంటుందని వారు మళ్ళీ తిరిగిరావడం కొంతమందికీ మింగుడు పడడం లేదని అన్నారు. ఏదీ ఏమైనా తెలంగాణ రాష్ట్రములో మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వమే రావడం ఖాయమని ముఖ్యమంత్రి గా కెసిఆర్ గారు హ్యాట్రిక్ కొడతారని కష్ట పడిన ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రచార స్పీడ్ పెంచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రు నాయక్



**(మహబూబాబాద్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ ప్రచార స్పీడును పెంచారు మరిపెడ మండలంలోని తాళ్ల ఊకళ్ళు వెంకంపాడు తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు టిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారిని కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం రాగానే పక్కాగా అమలు చేస్తుందని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి ఏమి చేయకపోగా ఓడిపోతాననే భయంతో ఓటర్లను సిగ్గు శరం అని పరుష పదజాలంతో మాట్లాడుతున్నారని అన్నారు. అభివృద్ధి చేస్తే ఏం చేశారో చెప్పుకోవాలి కానీ ఓటర్లను అలా మాట్లాడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని కానీ తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని అన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి విషయం పక్కన పెడితే నియోజకవర్గంలో ల్యాండ్ మాఫియా సాండ్ మాఫియా ఎక్కువైపోయిందని దుయ్యబట్టారు.

# దీపావళి పండుగ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



**భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్12):** ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి పర్వదినాన్ని జరుపు కోవడం మన సంప్రదాయమని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభిప్రాయ పడ్డారు. సమృద్ధి కి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం దీపావళి పండుగ విశిష్టత అని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరూ ఎల్లప్పుడు సుభిక్షంగా సంతోషంగా ఆ లక్ష్మీదేవి కటాక్షంతో కలకలలాడుతూ ఉండాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. అంతేకాకుండా మరీ ముఖ్యంగా టపాకాయలు కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లల విషయంలో ఏమాత్రం ఏమరపాటు లేకుండా ప్రత్యేక జాగ్రత్త తీసుకొని ఈ యొక్క దీపావళి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ప్ర జలను కోరారు.

**నారాయణఖేడ్ మంత్రి హరీష్ రావు సమాక్షశంలో పార్టీలో చేరిన మాజీ మహారెడ్డి విజపాల్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా నారాయణఖేడ్ బీజేపీ పార్టీ ఇంచార్జ్‌గా కొనసాగుతున్న మహారెడ్డి విజపాల్ రెడ్డి బీజేపీ టికిట్ ఆశించాడు కానీ బీజేపీ అధిష్టానం మటుకు రాష్ట్ర అధికార ప్రతినిధి జనవడి సంగప ను బీజేపీ అభ్యర్థి గా ప్రకటించింది బీజేపీ టికిట్ ఆశించిన మహారెడ్డి విజపాల్ రెడ్డి అసంతృప్తితో తన తమ్ముడు మహారెడ్డి భూపాల్ రెడ్డి కీ మద్దతు తెలుపుతూ 11/11/2023 రోజున మంత్రి హరీష్ రావు సమక్షంలో పార్టీలో చేరారు దింతో నారాయణఖేడ్ పార్టీ శేనులో కొత్త హుచవం నెలకొంది**



# మేము సైతం బిజెపితో కలిసి ప్రయాణంలో మొదలైన జనసేన భాజపా పోరు యాత్రా



**జగిత్యాల జిల్లా బ్యూరో (నవంబర్ 12,23)వాయిస్ టుడే:** జగిత్యాల పట్టణ స్థానిక కమల నిలయం లో జగిత్యాల పట్టణ,మండల జనసేన నాయకులు,బీజేపీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణినీ మిత్ర పక్షంలో (పొత్తులో) భాగంగా కలిసి శ్రావణి గెలుపు కొరకు సంపూర్ణ మద్దతు తెలిపి కలిసి పోరాడుతామని జనసేన నాయకులు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబతిని అనిల్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నుంచి బహుజన వర్గానికి చెందిన మహిళ భోగ శ్రావణి కి టికెట్ ఇచ్చిన సందర్భంగా వారికి సంపూర్ణ మద్దతు తెలపడం కోసం విచ్చేసిన మన అభిమాన జనసేన నాయకులకు అభివాదాలు తెలిపారు.అందరం కలిసి జగిత్యాల గడ్డపై (ఖిల్లపై) బిజెపి జెండా ఎగరవేయాలని కోరారు. జగిత్యాల నుండి గెలిచి మొదటి గిఫ్టును పవన్ కళ్యాణ్ కి అందిస్తామని ధీమా వ్యక్తం పరిచారు.అందరం కలిసి జగిత్యాల ఖిల్లా పై జెండా ఎగరవేయాలి అన్నారు.ప్రతి ఒక్కో కార్యకర్త సైనికుడి లా పనిచేయాలని కార్యకర్తలందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.భాజపా,జనసేన కార్యకర్త లందరూ సమిష్టిగా గోల్కొండ కోటపై భాజపా జనసేన జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.రాజకీయాల్లో ఒక కొత్త-తరం రావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్, బి,జే,పి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదా రాజు,జగిత్యాల రూరల్ అధ్యక్షులు నలువాల తిరుపతి, బిజెపి నాయకులు భోగ ప్రవీణ్ జనసేనా జగిత్యాల పట్టణ అధ్యక్షులు చింత సుధీర్, ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీకర్, పట్టణ ఉపాధ్యక్షులు కిరణ్ సింగ్,సారంగపూర్ మండల అధ్యక్షులు తోకల శ్రీధర్, రూరల్ అధ్యక్షులు బొల్లి రాము,రాయికల్ పట్టణ అధ్యక్షులు కాశవేణి మల్లికార్జున్,ఉపాధ్యక్షులు పొన్నం రాకేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొంగరి శివ,కార్యకర్తలు , జనసెనా అభిమానులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ బీజేపీ అభ్యర్థి



జెన్వాడే సంగప్పా విజయం కోసం అహర్నిశల కృషి చేస్తున్నారు ఈరోజు ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ మండల్ లో విశ్రుతగా ప్రచారంచేశారు అలాగె ప్రచారంలో భాగంగా 1.బాచేపల్లి 2. మిర్కాన్ పేట 3. రాపర్తి 4. పోతనపాలి 5. గునుకుల కుంట గ్రామలోను ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ మాటలు నమోదు అని మాయమాటలు కుటంబపాలన మాకొద్దు ఒకసారి నాకు అవకాశం ఇవండీ అభివృధి అంటే ఏమిటో మన నారాయణఖేడ్ ప్రజలకు చూపిస్తనాటు ప్రజల్లో కొనియాడారు.

## ధర్మపురి అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్ల

1) కొప్పుల ఈశ్వర్ ( బారత రాష్ట్ర సమితి )
2) అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ( కాంగ్రెస్ పార్టీ )
3) సోగాల కుమార్ ( బారతీయ జనతా పార్టీ )
4) నక్క విజయ్ ( బహుజన్ సమాజ్ పార్టీ )
5) దూడ మహిపాల్ ( స్వతంత్ర అభ్యర్థి )
6) మెడపట్ల దుబ్బయ్య ( స్వతంత్ర అభ్యర్థి )
7) భూత్కూరి కాంత (ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ )
8) దూడ తిరుపతి ( ధర్మ సమాజ్ పార్టీ )
9) తీగల శేఖర్ ( స్వతంత్ర అభ్యర్థి )
10) మోతే నరేష్ ( గణ సురక్ష పార్టీ )
11) జాడి ప్రేమ్ సాగర్ (అల్ ఇండియా మహిళా ఏంపవర్మేంట్ పార్టీ )
12) దేవి అంజలి ( యుగ తులసి )
13) అనంతుల లక్ష్మన్ ( అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ )
14) కుంటాల నర్సయ్య ( స్వతంత్ర అభ్యర్థి )
15) మేకల అక్షయ్ కుమార్ ( స్వతంత్ర అభ్యర్థి )
16) రాయిల్ల రవి కుమార్ ( స్వతంత్ర అభ్యర్థి )
17) శేర్ల మహేందర్ ( స్వతంత్ర అభ్యర్థి )
18) ముదుగం రాజలింగు ( స్వతంత్ర అభ్యర్థి )


మొత్తం 18 అభ్యర్థులు...
19 నామినేషన్లు దాఖలు...
37 నామినేషన్ల సెట్లు...
రేపు నామినేషన్ల పరిశీలన...
15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ...

## ఎలగందల్‌లో బి ఆర్ ఎస్ బూత్ కన్వీనర్ ల ప్రచారం



**కొత్తపల్లి ఎలగందల్ నవంబర్ 12(వాయిస్ టుడే):** ఆదివారం రోజు ఎలగందల్ గ్రామంలో కరీంనగర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ కి మద్దతుగా బూత్ కన్వీనర్ లు రాజు, తునికి సాయి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది ఈ కారిక్రమంలో, యాస వెంకన్న, దేవరాజు, రాకేష్, రంజిత్, బైరెడ్డి సురేష్ రాజు , గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు


## ఆర్థిక సహాయం అందజేసిన చిన్న నాటి మిత్రులు



**ఇల్లంతకుంట, నవంబర్, 12( వాయిస్ టుడే):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రోడ్డ నరేష్ అన్నయ్య రోడ్డ శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నరేష్ బాల్య మిత్రులు తమ వంతు సహాయంగా పదకొండు వేల (11.000/-) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో నరేష్ బాల్య మిత్రులు షబ్బీర్, మధు, రమణా రెడ్డి, నవాబ్, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు..

## సిరిసిల్ల సెస్ కార్యాలయంలో భారీ అగ్ని ప్రమాదం

### సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు



**రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 12:** సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సెస్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాదం టపాసులు కాలుస్తే జరిగిందా?షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా? అనేది తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. కాగా సంఘటన సంబంధించినటువంటి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది గెలిపించుకుందాం

**కాంగ్రెస్, సిపిఐ పొత్తును ప్రజలు స్వాగతిస్తున్నారు**
**కాంగ్రెస్, సిపిఐ నేతలు పొంగులేటి, కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలను గెలిపించుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేద్దామని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. విద్యానగర్ కాలనిలో ఆదివారం జరిగిన కాంగ్రెస్, సిపిఐ సంయుక్త సమావేశంలో వారి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఐ, కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ గెలుపు ఖాయమైంది, వలస నాయకులను, గడీల పాలనా సాగించేవారిని ప్రజలు తిరస్కరించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, నూకల రంగారావు, వెంకన్న, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, జలీల్, శంకర్ నాయక్, పౌల్, ఏనుగుల అర్జున్ రావు, కనకరాజు, దేవీప్రసన్న, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, ఎస్ కె సాబీర్ పాషా, బి అయోధ్య, బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, గుత్తుల సత్యనారాయణ, నరాటి దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జునరావు, వంగ వెంకట్, రమణమూర్తి, గోవిందు, ఉపేందర్, సాయిబాబు, గుండు శ్రీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎల్పీ నేత భట్టి

**ఎర్రుపాలెం నవంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి):** దీపావళి పండుగ వేళ భట్టి ఎన్నికల ప్రచారానికి మంగళహారతులతో మహిళల స్వాగతం మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క గారు ప్రజా సమస్యలు ప్రస్తావిస్తూ.., ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ.., కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారు లిఎర్రుపాలెం మండలం గట్లగౌరారం, సత్యనారాయణపురం, నారాయణపురం గ్రామాల్లో భట్టి ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందనలిలభించింది

**విజయోత్సవ ర్యాలీలను తలపిస్తున్న ప్రచార ఊరేగింపు లు...:** ప్రజలకు, ఓటర్లకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారు చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగాదీపావళి పర్వది నాన్ని జరుపుకోవడం మన సంప్రదాయం అని సీఎల్పీ నేత భట్టి తెలియజేశారు. అంతేకాకుండా మరి ముఖ్యంగా టపా కాయలు కాల్చేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలుతీసు కోవాలని సూచించారు. మరి ముఖ్యంగా పిల్లల విషయంలో ఏమాత్రం ఏమరపాటు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని పండుగను జరుపుకోవాలని తెలియజేశారు.



## ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి విజయం కోసం ఉప్పల్ డివిజన్, సౌత్ స్వరూప్ నగర్ కాలనీ, సంజనా అపార్ట్మెంట్ లో విస్తృతంగా ప్రచారం



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల్ల పరమేశ్వర్ రెడ్డి విజయం కోసం ఉప్పల్ డివిజన్,సౌత్ స్వరూప్ నగర్ కాలనీ, సంజనా అపార్ట్మెంట్ లో విస్తృతంగా ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఉప్పల్ డివిజన్ లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం జోరుగా సాగుతుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన డిక్లరేషన్ల గురించి వివరిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారు, ఆదేశాల అనుసారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీ మరియు సంజనా అపార్ట్మెంట్ లో చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 6 గ్యారంటీలు ప్రజలకు తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొరంపేట కృష్ణ, తేల్కల మోహన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఈగ అంజయ్య,అద్యక్షులు నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, వీరన్న నాయక్, తుమ్మల దేవి రెడ్డి,పురుషోత్తం రావు, పడాల కృష్ణ, బుసం రఘునాథ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక,వర్కింగ్ ప్రెసిడెంట్ సోమ్ బాలమని, విజయ, ఎడ్ల సుశీల, వజ్రమ్మ,అనిత, అశ్విని, అర్చన, లత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి .

**హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక మల్లెచెట్టు చౌరస్తా నుంచి హన్మకొండ రోడ్ వరకు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని బీజేపీ హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి "బొమ్మ శ్రీరాం చక్రవర్తి " ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిసి రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చేయాలంటే, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని, 1200 మంది ఉద్యమకారుల ఆశయ సాధనకు, బలిదానాలకు అర్థం, న్యాయం, తెలంగాణ అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి, భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. లిబిఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు గోళ్లపల్లి వీరాచారి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెల్దండి రాజేందర్ ప్రసాద్ పాల్గోన్నారు.

## కాంగ్రెస్ వస్తే , తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కరెంటు, నీరు, రైతు ఆత్మహత్యలు, తప్పవు: ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి

**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా:** జడ్చర్ల నియోజకవర్గం రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులకే గ్యారెంటీ లేదని ఎప్పుడు ఎవరు సీఎం రేస్ లోకి వస్తారో ఎవరు అలుగుతారో వారికే తెలియదు కానీ ఇక వారి ఆరు గ్యారెంటీలు దేవుడు ఎరుగని, గ్యారంటీ లేని పార్టీ నాయకులను నమ్మి ఆగమవద్దని చేసిన అభివృద్ధిని చూసి మంచి చేసిన వారికి పట్టం కట్టాలని, బీఆర్ఎస్ పార్టీ జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి సి. లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీలోని 23వ వార్డులో బంగారు మైసమ్మ ఆలయంలో అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పటాసుల దుకాణాదారులు నిబంధనలకు నీళ్లొదిలేశార ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ మిషన్ భగీరథ నేటి సరఫరా సరిగా జరుగుతుందా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కరెంటు సరఫరా సక్రమంగా జరుగుతుందా అనే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత తొమ్మిది ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వార్డులో డ్రైనేజీలు, సీసీ రోడ్ 100%



పూర్తి చేశామని మున్సిపాలిటీలో ముఖ్యంగా మంచినీటి కష్టాలు తొలగించామని షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఆడపిల్లల వివాహాలకు కేసీఆర్ తోడుగా నిలిచారని గుర్తు చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక నూతనంగా ప్రవేశపెట్టిన సౌభాగ్య లక్ష్మి పథకం, ప్రతి పౌరుడికి 5 లక్షల ఉచిత బీమా, విడతల వారీగా 5000 వరకు పెన్షన్ పెంపు, 400కే గ్యాస్ సిలిండ,ర్ రైతుబంధు పెంపు వంటి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 24 గంటల కరెంటు ఇచ్చే, 3 గంటలు ఇచ్చే ప్రభుత్వం కావాలా...?

### పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి):- రైతులకు 24 గంటల కరెంటు కావాలంటే బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల కారు గుర్తుపై ప్రజలు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం బి ఆర్ ఎస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఇటీవల రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మూడు గంటలు కరెంటు సరిపోతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, మూడు గంటల కరెంటుతో రైతులు పంటలు ఎలా పండిస్తారు అని, అసలు వ్యవసాయంపై ఆయనకు చిత్తశుద్ధి ఉందా అని ఆయన ఎద్దేవా చేశారు. 24 గంటలు కరెంటు తెలంగాణ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కరెంటు ఇస్తున్నారని, రైతులు పెద్ద ఎత్తున పంటలు వేసి అధిక దిగుబడిని అందిస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హాయంలో రైతులకు కరెంటు ఉండేది కాదని, రైతులకు ఎరువులు కావాలంటే లైన్ లో నిలబడి, చెప్పులు లైన్లో పెట్టిన సంగతులు అందరికి తెలిసిందే అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతులకు 24 గంటల కరెంటు, రైతులకు ఎరువులు, సమృద్ధిగా యూరియా



బస్తాలు మందులను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. గతంలో హైదరాబాద్ జంట నగరాలకు తాగునీరు వారం రోజులకు ఒకసారి వచ్చేదని, ప్రస్తుతం హైదరాబాదు జంట నగరాలకు కానీ రాష్ట్ర నలుమూలల అన్ని ప్రాంతాలకు 24 గంటలు తాగునీరు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని ఆయన తెలిపారు. 24 గంటలు కరెంటు ఇచ్చే బి ఆర్ ఎస్ ప్రభుత్వం కావాలా లేక మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా ప్రజలే తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, జరగనున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి మూడోసారి ముచ్చటగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నిక కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకుడు మనోరంజన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల ప్రచారంపై మీడియా సమావేశం



**వాయిస్ టుడే/మహబూబ్ నగర్ జిల్లా:** జడ్చర్ల నియోజకవర్గం ఎన్నికల కార్యక్రమాల పై ఎమ్మెల్యే ఈటెల రాజేందర్కి బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా, కలిసి ప్రస్తుత జడ్చర్ల లో జరుగుతున్న రాజకీయాల పరిస్థితుల గురించి వివరించడం జరిగింది మరి అదేవిధంగా భారతీయ జనతా పార్టీ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ అంశంపై నరేంద్ర మోడీ కి సమావేశం ఏర్పాటు చేసి ధన్యవాదాలు నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో జడ్చర్ల మహబూబ్ నగర్ ఉన్న బిజెపి కార్యకర్తలు పార్టీ అభిమాను గెలుపు కోసం ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, ఎక్స్ మినిస్టర్ జితేందర్ రెడ్డి నివాసంలో సమావేశం జితేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి , కొంగలి శ్రీకాంత్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ అంజి నారాయణ రెడ్డి, టౌన్ అధ్యక్షులు నర్యన మహిళ జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీస్సులే నా బలం నా బలగం

### బీజేపీ అర్బన్ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ



ఈ రోజు నిజామాబాదు నగరం లోని 11 వ డివిజన్ నాగారం లోని శివాజీ విగ్రహం నుంచి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నాకు ప్రజా ఆశీస్సులే నా బలం నా బలగం అని అన్నారు నగరంలో ఎన్నో దేవాలయాల కు దార్మికంగా అధ్యాత్మికంగా నా ట్రస్ట్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాను అని అన్నారు విద్య వైద్యం కోసం ఏనాడూ నా దగ్గరకి వచ్చిన వాళ్లకు ఉంటి చేతుల తో పంపలేదు అన్నారు ఒక్క సారి అవకాశం ఇచ్చి నాకు ఓటేయాలని అన్నారు మీ మధ్యలో ఉన్నవాడిని రాబోయే రోజుల్లో మీ మధ్యలోనే ఉంటా ఒక్క అవకాశం ఇవ్వండి అన్నారు ప్రజలు ఎక్కడ చుసిన మంగళ హారతిల తో స్వాగతం పలుకుతున్నారు వారికీ ధన్యవాదములు అన్నారు కేంద్రం లో మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టింది ముద్ర లోన్,ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్, కరోనా సమయం లో ఉచిత వాక్సిన్ ఇలా అనేక పథకాలు ప్రవేశ పెట్టింది అన్నారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్,11 వ డివిజన్ నాయకులు, సురేష్, గట్ల గంగాధర్, కళ్యాణ్, కిషోర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ,అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం,బొట్టు వెంకటేష్,హరీష్ రెడ్డి, బట్టీకారి ఆనంద్, శివనూరి భాస్కర్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏలో శ్రీ కాలబైరవ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ టిఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** అమావాస్య దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ బగాయత్తులోని హెచ్ఎండిఏ లేవుట్ లో స్వయంభు శ్రీ శ్రీశ్రీ కాలభైరవ స్వామి దేవాలయానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి విశేష పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, ఉప్పల్ బిఆర్ఎస్ నాయకులు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ బి ఆర్ ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలయాలకు ప్రత్యేక నిధులు అందజేసి ఆలయాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ అభివృద్ధి ఎంతో జరిగిందని జరగనున్న ఎన్నికల్లో ఉప్పల్ ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ నుండి తాను బరిలో ఉన్నానని వచ్చే ఎన్నికల్లో తనను ఉప్పల్ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇచ్చి అత్యధిక మెజారితో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

*కేంద్ర హెూంశాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ రావు బిజెపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థి దీపక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరిన ఎన్ సత్యనారాయణ షేక్పేట్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ..ఈ కార్యక్రమంలో ప్రదీప్ గంగరాజు పాల్గొన్నారు- జూబ్లీహిల్స్*



# ఆలేరు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా: బీర్ల ఐలయ్య

**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం ఆదివారం నాడు గుండాల మండలంలోని అనంతరం, సుద్దాల బ్రాహ్మణపల్లి,మాసానుపల్లి సీతారాంపురం, మరిపడిగా, గ్రామాల్లో ప్రచారం జోరుగా సాగింది. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు. గత రెండు పర్యాయాలు ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గుండాల మండలానికి ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, ఒక్కసారి తన అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఏ గ్రామానికి వెళ్లిన బీర్ల ఐలయ్య కు ప్రజలు బ్రహోరథం పడుతున్నారని,మహిళలు మంగళారతులతో స్వాగతిస్తున్నారు. తిలకం దిద్ది విజయోస్తు అంటూ దీవిస్తున్నారు. కాగా ఆయా గ్రామాల్లో పెద్దఎతున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరయిపల్లి గ్రామానికి చెందిన బిఆరెస్ పార్టీ సర్పంచ్ బీమానపల్లి అనురాధ,వార్డు సభ్యులు సుర వసంత,అక్షర శేఖర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ముత్యం సుధాకర్ డబల్ పిజి చేసిన ఉద్యోగం రాలేదని ఆవేదన చెందుతూ బీర్ల ఐలయ్య కు మెమోరండం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఉద్యోగం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా,పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు,వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్,



ఇస్తామని,ఇలా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం, చేయుత, పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని బీర్ల ఐలయ్య తెలిపారు.